అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
సోమవారం 07 ఆగస్టు 2023

ఓని-బాసర రోడ్డుకు మరమ్మత్తులు

నవతెలంగాణ-బాసర

ఇటీవలే వర్షాలకు దెబ్బతిన్న ఓని-బాసర రోడ్డుకు ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామారావు పటేల్ మరమ్మతులు చేయించారు. రెండు రోజులు క్రితం ఓని రోడ్డును పరిశీలించారు. వర్షాలకు పూర్తిగా దెబ్బతిని గుంతల ఏర్పడ్డాయి. రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులున్నాయని స్థానికులు తెల్పడంతో మానవతా దృక్పథంతో రామారావు పటేల్, బీజేపీ నాయకులు దగ్గరుండి మొరం వేయించి గుంతలను పూడ్చి రోడ్డును బాగు చేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



లష్కర్లతో పెయింటింగ్ వేయించడం సరికాదు

కడెం : కడెం ప్రాజెక్టు మరమ్మతుల పనులలో భాగంగా ప్రాజెక్టుకు వేస్తున్న పెయింటింగ్ పనుల్లో ప్రాజెక్టు కాలువ మీద పనిచేసే లష్కర్లతో పెయింటింగ్ వేయించడం సరికాదని కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు వాజీద్ అన్నారు. ఆదివారం సాయంత్రం ప్రాజెక్టును సందర్శించి మాట్లాడారు. ప్రాజెక్టు పెయింటింగ్ పనులను కాంట్రాక్ట్ లేదా టెండర్ ద్వారా చేయాల్సి ఉండగా ఆయకట్టు కాల్వల మీద పనిచేసే లష్కర్లతో పెయింటింగ్ వేయించడం సరికాదన్నారు. పెయింటింగ్ వేసే క్రమంలో పైనుండి కింద పడితే జరిగే ప్రమాదానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. పెయింటింగ్ పనులను పెయింటర్లతో వేయించాలని కోరారు.



హామీ ఇచ్చి ఐదేండ్లు..!

- ఎన్నికలు వస్తే చాలు కేటీఆర్‌ను కల్పించడమే..
- ఎన్నికల జిమ్మిక్కుగా మారిన ఎస్పీఎం కాంట్రాక్టు కార్మికుల సమస్య

'ఎస్పీఎం కాంట్రాక్టు కార్మికులంటే నాకు బాగా ప్రేమ. వారికి ఎన్నో చేయాలని ప్రతిసారీ అనుకుంటా. కాని ఎన్నికల సమయం కాబట్టి ఇప్పుడు ఏమీ చెప్పలేను. పేపర్ మిల్లు తెరుచుకున్నా కాంట్రాక్టు కార్మికులకు డబ్బులు ఇప్పించలేని మాట వాస్తవమే. కాని ఎన్నికలు కాగానే జనవరి నెలలో కచ్చితంగా మీకు ఒక్కరికి రూ.30 వేలు, నా తరపున మరో రూ.5 వేలు మొత్తం రూ.35వేలు చెల్లించేలా బాధ్యత తీసుకుంటా'

- 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీ

'ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయి. ఎన్నికలైన వెంటనే మీ సమస్యను పరిష్కరిస్తాం. ఎన్నికల సమయంలో ఇవన్నీ ఏం చెప్పలేం. కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తాం, అధైర్యపడవద్దు.'

-2020, జనవరిలో మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంట్రాక్టు కార్మికులకు కేటీఆర్ ఇచ్చిన హామీ

'కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీ అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాం. అమలులో జాప్యం జరిగింది. సత్వరమే కార్మికులకు నగదు అందేలా చర్యలు తీసుకుంటాం.'

-అసెంబ్లీ ఎన్నికలు వస్తుండడంతో ఈ నెలలో మళ్లీ కేటీఆర్ వద్దకు వెళ్లిన కార్మికులకు ఇచ్చిన హామీ



జనవరిలో కాంట్రాక్టు కార్మికులను కేటీఆర్‌కు కల్పించిన ఎమ్మెల్యే (ఫైల్)

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఈ హామీలను చూస్తే మీకేమనిపిస్తోంది. ఐదేళ్ల క్రితం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఇప్పటి వరకు నెరవేరకపోగా ప్రతి ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే కార్మికులను హైదరాబాద్‌కు తీసుకువెళ్లి కేటీఆర్‌ను కలిపించడం, మాయ మాటలు చెప్పించి ఎన్నికలలో లబ్ధి పొందడమే తప్ప కార్మికులకు ఒనగూరిన ప్రయోజనం మాత్రం ఏమీ లేదనేది స్పష్టంగా అర్థమవుతోంది.

కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూరు పేపర్ మిల్లులో గతంలో సుమారు 2000ల మంది వరకు కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వర్తించేవారు. మిల్లు మూతపడ్డ తర్వాత ఈ కార్మికులంతా చెట్టుకు ఒకరు, పుట్టకు ఒకరుగా మారారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ మిల్లు పునరుద్ధరణను ప్రతిష్టాత్మకంగా తీసుకొని జేకే పేపర్ మిల్లు యాజమాన్యానికి అప్పగించింది. దీనితో తమ సమస్యలు తీరినట్లేనని కాంట్రాక్టు కార్మికులు భావించారు. పాత యాజమాన్యంనుండి రావాల్సిన వేతన బకాయిలు కూడా తమకు వస్తాయని ఆశపడ్డారు. కాని మిల్లులో పని చేసిన కొంతమంది ఉద్యోగులు, పర్మినెంట్ కార్మికులకు మాత్రమే వేతన బకాయిలు చెల్లించారు. రూ. 10.75 కోట్లు మంజూరు కాగా, ఒక్కో కార్మికునికి రూ. 64వేల చొప్పున నేరుగా కార్మికుల ఖాతాలలో జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. కాని కాంట్రాక్టు కార్మికులకు మాత్రం చెల్లించలేదు. దీనితో పలు సార్లు కాంట్రాక్టు కార్మికులు తమకు కూడా వేతన బకాయిలు ఇప్పించాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్పను కోరుతూ వస్తున్నారు. 2018, నవంబర్ 18న స్థానిక ఓల్డ్‌కాలనీలో కార్మికులతో సమావేశమైన ఎమ్మెల్యే కాంట్రాక్టు కార్మికులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు కాగానే, జనవరి, 2019లో కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 30 వేల చొప్పున ఇప్పిస్తాననీ, అదనంగా తాను కూడా ఒక్కో కార్మికునికి రూ. 5 వేల చొప్పున ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు. దీనిని నమ్మిన కార్మికులు అసెంబ్లీ ఎన్నికలలో టీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. కాని ఏడాది తర్వాత వచ్చిన మున్సిపల్ ఎన్నికల వరకు ఈ ఊసే లేదు. మధ్యలో పలుసార్లు కాంట్రాక్టు కార్మికులు ఎమ్మెల్యేను కలిసి హామీ గురించి ప్రస్తావిస్తే కోర్టులో కేసు ఉందంటూ తప్పించుకోవడమే తప్ప ఏనాడూ సమస్య పరిష్కారానికి కృషి చేయలేదని కాంట్రాక్టు కార్మికులు అప్పట్లో వాపోయారు.

మరో డ్రామాకు తెరలేపారు

అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీ నెరవేరకపోవడం, మున్సిపల్ ఎన్నికలు రావడం, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో ఎస్పీఎం కార్మికుల ఓట్లు ప్రభావం చూపనుండడంతో మళ్లీ కొత్త డ్రామా తెరమీదికి వచ్చింది. తాను మరోసారి హామీ ఇస్తే కార్మికులు నమ్మే పరిస్థితిలో లేకపోవడంతో 2020, జనవరిలో కొంతమంది కాంట్రాక్టు కార్మికులను హైద్రాబాద్‌కు తీసుకువెళ్లి పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిపించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యిన వెంటనే కార్మికుల సమస్య పరిష్కరిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు.

మళ్లీ కొత్త నాటకం

మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యి సుమారుగా నాలుగేళ్లు పూర్తి కావస్తోంది. అయినా ఇప్పటి వరకు కాంట్రాక్టు కార్మికులకు పైసా దక్కలేదు. మరో నాలుగు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు వస్తుండడంతో కాంట్రాక్టు కార్మికుల ఓట్లను రాబట్టుకునే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల నాలుగో తేదీన మళ్లీ కాంట్రాక్టు కార్మికులను స్థానిక ఎమ్మెల్యే హైద్రాబాద్‌కు తీసుకువెళ్లి కేటీఆర్‌ను కలిపించారు. మళ్లీ అదే మాట. హామీ అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఎన్నికలు వస్తున్న ప్రతీసారి హైద్రాబాద్ వెళ్లడం, కేటీఆర్‌ను కలిపించడం, హామీ తీసుకోవడం తప్పితే తమకు వచ్చిన ప్రయోజనం ఏంటని కాంట్రాక్టు కార్మికులు ప్రశ్నిస్తున్నారు.



ఈ నెలలో కాంట్రాక్టు కార్మికులను కేటీఆర్‌కు కల్పించిన ఎమ్మెల్యే (ఫైల్)

ఎన్నికలపుడే గుర్తుకు వస్తామా ? : గోలెం వెంకటేష్, అధ్యక్షుడు, తెలంగాణ ఎస్పీఎం కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (రి.నెం. 2554)



సిర్పూరు పేపర్ మిల్లులో పని చేసిన కార్మికులకు ప్రభుత్వం రాయల్టీ మంజూరు చేసింది. దీన్ని ఉద్యోగులు, పర్మినెంట్ కార్మికులకు చెల్లించి కాంట్రాక్టు కార్మికులను విస్మరించారు. ఎన్నిసార్లు అడిగినా అటు ప్రభుత్వం నుండి, ఇటు యాజమాన్యం నుండి కాని స్పందన లేదు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే కోనప్ప యాజమాన్యం నుండి రూ. 30 వేలు, తన స్వంతంగా రూ. 5 వేలు కలిపి మొత్తం రూ. 35 వేలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ఐదేళ్లు కావస్తోంది. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో కేటీఆర్‌తో హామీ ఇప్పించారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో మళ్లీ కొత్త డ్రామా ఆడుతున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే కార్మికులు గుర్తుకు వస్తున్నారు. ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లుగా 2019, జనవరిలోనే మాకు రూ. 35 వేలు చెల్లిస్తే ఇప్పుడు ఆ డబ్బులు రెట్టింపయ్యేవి. ఇప్పుడు ఒక్కో కార్మికునికి రూ.75 వేలు చెల్లిస్తూ, అప్పట్లో పని చేసిన కాంట్రాక్టు కార్మికులందరికి మిల్లులో డ్యూటీ కల్పించాలి.

డాక్టర్ సామల సదాశివ సంస్మరణ సభ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణా రచయితల వేదిక జిల్లా శాఖ అధ్వర్యంలో మంథనం ఒక సంకల్పం సౌజన్యంతో గోపాల కృష్ణ మఠంలో డాక్టర్ సామల సదాశివ సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఆగస్టు 7న సదాశివ 11వ వర్ధంతిని పురస్కరించుకొని కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సదాశివ రచనల పుస్తక ప్రదర్శన, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం కొరకు అందుకున్న తామ్ర జ్ఞాపిక కూడా ప్రదర్శనలో ఉంచారు. ఇంకా సదాశివ అపురూపమైన ఛాయా చిత్రాలు కూడా ప్రదర్శనలో ఉంచారు. ప్రముఖ నవలా రచయిత వసంత్‌రావు దేశ్ పాండే సదాశివతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. ప్రముఖ కథా రచయిత బి.మురళీధర్ సదాశివ ఉర్దూ రచనల అనువాదాలు, సదాశివతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. ప్రముఖ కథా రచయిత మన్నె ఏలీయా సదాశివ వ్యక్తిత్వాన్ని తెలిపారు. ప్రముఖ పద్య కవి నేరెళ్ల రంగాచారి సదాశివతో తమకున్న అనుబంధాన్ని వివరించారు. డాక్టర్ తొడసం చందు సదాశివ గురించి మాట్లాడారు. తెలంగాణా రచయితల వేదిక కార్యదర్శి చిందం ఆశన్న సదాశివ పద్యాలలోని అందాలను వివరించారు. సదాశివ కుమారుడు సామల రాజవర్ధన్ తండ్రి గురించి జ్ఞాపకాలను పంచుకున్నాడు. తెలంగాణా రచయితల వేదిక ఆధ్వర్యంలో మంథనం ఒక సంకల్పం నిర్వహించే చిత్రకారుడు, శిల్పి నిశీకాంత్ దేశ్‌పాండేను, వక్తలను మెమొంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణా రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు బాలసాని నారాయణగౌడ్, విజయ డెయిరీ సంచాలకులు మధుసూదన్, పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం



నవతెలంగాణ-బోథ్

నిర్మల్ పట్టణంలోని కావేరి రక్తనిధి కేంద్రంలో బోథ్ మండలం సొనాల నవ నిర్మాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. సొసైటీ సభ్యుడు పడిగెల నాగరాజు జన్మదినం సందర్భంగా నాగరాజ్‌తో పాటు సొసైటీ అధ్యక్షులు కోస్మెట్ శుద్ధోధన్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు శుద్ధోధన్ మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ సందర్భాలలో ముఖ్యంగా మహనీయుల జయంతులను పురస్కరించుకొని రక్తదానం చేస్తున్నామన్నారు. మనం చేసే రక్తదానం ఇతరుల ప్రాణాలు నిలబెడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వివిధ సందర్భాల్లోనైనా రక్తదానం చేసే ప్రయత్నం చేయాలని కోరారు.

ఉమ్రిలో పోలీసుల అవగాహన



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని ఉమ్రి గ్రామపంచాయతీలో ఆదివారం సిఐ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో గుడుంబా తయారీ చేయవద్దని సూచించారు. వయస్సు లేకుండా వివాహాలు జరపద్దని అవగాహన కల్పించారు. విద్య వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు తెలియజేశారు. గొడవలకు దారి తీయకుండా శాంతియుత వాతావరణంలో ఉండాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ రవికిరణ్, సర్పంచ్ రాథోడ్ రవీందర్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంటలకు నష్టపరిహారం అందజేయాలి



నవతెలంగాణ-కడెం

కడెం ప్రాజెక్టు ముంపు ప్రాంత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ అన్నారు. ఆదివారం మండలంలోని పాండ్వాపూర్ వద్ద పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం పంట నష్టానికి వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం నష్టపోయిన పంటలకు నేటికీ రూపాయి కూడా అందలేదని తెలిపారు. ఇప్పటికైనా ఇటీవల వరదలకు నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

గృహలక్ష్మి పథకంలో గుడిసెల స్థానంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సోమయ్య



నవతెలంగాణ-చెన్నూర్

పేదలు ప్రభుత్వ భూమిని ఆక్రమించి వేసుకున్న గుడిసెల స్థానంలో గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సోమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా ఎన్వీ రమణ స్మారక విజ్ఞాన కేంద్రాన్ని సోమయ్య ప్రారంభించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బోడేంకి చందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సోమయ్య మాట్లాడారు. బావురావుపేట గ్రామ శివారులోని సర్వే నెంబర్ 8లో గల ప్రభుత్వ భూములను అక్రమార్కులు, భూకబ్జాదారుల నుండి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. గుడిసెల ప్రాంతంలో రోడ్డు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశానికి స్వాతంత్ర వచ్చి 75ఏండ్లు గడిచినా ప్రజలకు కనీస సౌకర్యాలైన కూడు, గూడు, గుడ్డతో పాటు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు పేదల గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలకు భద్రత లేదన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మరణహోమానిన ఆపాలని, ప్రజలకు భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఇండ్ల స్థలాలు పోరాట కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాయకులు టీఎన్వీ రమణ పోరాట స్ఫూర్తితో భూఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశయ్య, జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్, కనికరపు అశోక్, జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, చెన్నూరు పట్టణ కార్యదర్శి ఎండి. అవిజ్, నాయకులు కావేరి రవి, మారన్న, రేణుక, ఉమా, శ్రీనివాస్, నగేష్, సమ్మక్క, జయ, నిర్మల, భూదేవి, సాదిక్, రుక్సానా బేగం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జర్నలిస్టుల జేఏసీ ఏర్పాటు

- ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉంటూ పోరాడేందుకు జర్నలిస్టులందరు సిద్ధమయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డీటీటీసీలో సమావేశం ఏర్పాటు చేసుకొని పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్న డిమాండ్‌తో జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జర్నలిస్టుల జేఏసీ ఏర్పాటు

జర్నలిస్టుల జేఏసీ కమిటీ కన్వీనర్‌గా నూకల దేవేందర్, కో కన్వీనర్లుగా వెంకటేష్, మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా కట్టా లెనిన్, ప్రచార కార్యదర్శిగా సుధాకర్ ఎన్నికయ్యారు. వీరితో పాటు సభ్యులుగా సయ్యద్ కరీం, రాజుగౌడ్, రమేష్, శ్రీనివాస్, రాజేశ్వర్, సారంగపాణి, వినోద్, దత్తాత్రి, అరుణ్, రాము, రాజేశ్వర్, ఎం. సురేష్, అశోక్, పి.రాజేష్, అభిలాష్, మోహిస్, జోషి, సందేశ్, ఆలీమోద్దీన్, ఫిరోజ్‌ఖాన్, అరిఫ్, మహ్మద్‌షఫీ, ఎస్.సురేష్, షాయిద్ ఎన్నికయ్యారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా తొలుత ఎమ్మెల్యేను కలిసి సమస్యను విన్నవించాలని నిర్ణయించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం

అనంతరం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ దేవేందర్ మాట్లాడుతూ జర్నలిస్టులు తమ సమస్యల పరిష్కారం కోసం ఏళ్ళుగా పోరాటాలు చేస్తున్నారని అన్నారు. నేడు అన్ని సంఘాలకు అతీతంగా జర్నలిస్టులందరు ఏకతాటిపైకొచ్చి జేఏసి ఏర్పాటు చేసుకున్నామన్నారు. జర్నలిస్టుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే తదితరులతో ముందుగా మాట్లాడతామని, వారు తమ సమస్యను పరిష్కరించని పక్షంలో ఉద్యమించడానికి నిర్ణయించామని పేర్కొన్నారు.

గంటలోపే ముగిసిన సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-తాంసి

భీంపూర్ మండల సర్వసభ్య సమావేశం ఆదివారం రైతువేదిక భవనంలో ఎంపీపీ రత్నప్రభ అధ్యక్షతన జరిగింది. గంటలోపే ముగిసింది. ఎజెండాను చదివి సమావేశాన్ని ప్రారంభించారు. మొదటగా వ్యవసాయ శాఖకు సంబంధించిన వివరాలు ఏఈఓ శంకర్ వివరించారు. భారీ వర్షాల కారణంగా 3900 ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ చంద్రశేఖర్ వివరిస్తూ మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నామని, కొన్ని గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని తెలిపారు. పంచాయతీరాజ్ డిఇ శివరాం మాట్లాడుతూ 9గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. విద్యుత్ ఏఈ శ్రావణ్ వివరిస్తూ ఇంద్రజల ప్రభ ద్వారా 20 బోర్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. అటవీశాఖ అధికారి గులాబ్ మాట్లాడుతూ మండలంలో 18 ఎకరాల అటవీ భూమి ఉందన్నారు. అటవీ జంతువుల బారినపడి మరణించిన పశువులకు నష్టపరిహారం అందించామని, ఎవరు కూడా అటవీ జంతువులకు నష్టం కల్గించొద్దని తెలిపారు. పశు వైద్యాధికారి సుభాష్ రాథోడ్ వివరిస్తూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పశువులకు గాలికుంటు వ్యాధికి సంబంధించిన వ్యాక్సిన్ వేశామన్నారు. ఆర్టీసీ అధికారి గంగాధర్ మాట్లాడుతూ రోడ్డు బాగలేకపోవడంతో బస్సు ట్రిప్పులను కుదించామన్నారు. భీపూర్ సర్పంచ్ లింబాజీ కలుగజేసుకొని తాంసి కాలేజీకి వెళ్లే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కప్పర్ల మీదుగా తాంసి నుండి ఆదిలాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. దీనికి ఆయన స్పందించి సంబంధిత అధికారులకు వివరిస్తానని తెలిపారు. అంతకు ముందు జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధాకర్, ఎంపిడిఓ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ హరిదాస్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పాటనే జీవితంగా బతికిన గద్దర్

- డాక్టర్ ఉదారి నారాయణ

నవతెలంగాణ-ఆదిలాబాద్

ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతి సాహితీ లోకానికి తీరని లోటని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఉదారి నారాయణ అన్నారు. గద్దర్ ఆకస్మిక మృతికి ఆదివారం సంతాపం తెలిపారు. గద్దర్ తెలంగాణ మలిదశ ఉద్యమకాలంలో తన పాట, ఆటతో ప్రజల్ని చైతన్య పరిచాడని తెలిపారు. ఎన్నో ప్రజా ఉద్యమాలకు గద్దర్ పాట ఉత్తేజాన్నిచ్చిందన్నారు. భూమి మీద మనిషి ఉన్నంత వరకు గద్దర్ పాట ఉంటుందని పేర్కొన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఐతారం ముచ్చట్లు సభ్యులు బొల్లారపు బాబన్న, వేణుగోపాల్‌రెడ్డి, రవికాంత్ జాదవ్, లక్ష్మినారాయణ, నిమ్మల ప్రశాంత్, కమ్మల నర్సిములు, రిజ్వాన్, కెఎన్ రాజు, శైలజ, సరిత, త్రివేణి ఉన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
సోమవారం 07 ఆగస్టు 2023

గ్రామాన్ని సందర్శించిన స్వచ్ఛ భారత్ బృందం

నవతెలంగాణ-నార్నూర్



మండలంలోని మాన్యాపూర్ గ్రామపంచాయతీని ఆదివారం స్వచ్ఛభారత్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు కిషోర్‌గౌడ్, సునీల్‌గౌడ్ గ్రామంలో తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. వారి వెంట ఎంపీడీఓ కావల రమేష్, ఎంపిఓ మహేష్, సర్పంచ్ రాథోడ్ సావిందర్, టిఏ చౌహాన్ వికాష్, కార్యదర్శి లవకుమార్ ఉన్నారు.

రైతాంగానికి కనీస మద్దతు ధర ప్రకటించాలి

నవతెలంగాణ-సిరికొండ

రైతాంగానికి కనీస మద్దతు ధర ప్రకటించాలని ఏఐటియుసి జిల్లా నాయకుడు కల్లేపెల్లి గంగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9,10 తేదీలలో మహా ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయద్దని, బీడీ కార్మికులకు కనీస వేతనాల జీవో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులంతా ధర్నా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అటవీ అధికారులు ఆదివాసులను రెచ్చగొడితే గ్రామాల్లోకి రానివ్వం



నవతెలంగాణ-సిరికొండ

అటవీ శాఖ అధికారులు ఆదివాసులను రెచ్చగొడితే గ్రామాల్లోకి రానివ్వమని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు యాదవ్‌రావ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆదివాసీలంతా కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఆదివాసులపై లేనిపోని కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పట్టాలు ఉన్న కూడా పంట పొలాల్లో నుండి విద్యుత్ స్తంభాలను తొలగిస్తున్నారని తెలిపారు. అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమృత్‌రావ్, రిమ్మ సర్పంచ్ అనిల్, రిమ్మ సార్మేడి అమృత్‌రావ్, బండు, శంకర్ పాల్గొన్నారు.

గజేంద్ర నాయుడు మనమధ్య లేకపోవడం తీరని లోటు

- మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

యువకుడిగా చిన్న వయసులోనే గజేంద్రనాయుడు తన సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలను చేపట్టి నేడు మన మధ్య లేకపోవడం తీరని లోటని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గజేంద్ర నాయుడు జయంతిని పురస్కరించుకొని సోదరుడు గణేష్ నాయుడు ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గజేంద్రనాయుడు యూత్ సభ్యులతో కలిసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ప్రారంభించారు. మొదట గజేంద్రనాయుడు చిత్రపటం వద్ద పూలతో నివాళి అర్పించి సేవలను గుర్తు చేశారు. అనంతరం నూతన అంబులెన్స్ సేవలను ప్రారంభించారు, పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగు మహేందర్, గణేష్ నాయుడు, చిన్న పటేల్, రవి నాయుడు, సందీప్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ నెం.1 రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి

- ఎంపీ సోయం బాపురావు
- ఆదిలాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- వర్చువల్ ద్వారా ప్రారంభించిన ప్రధాని మోడీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ రైల్వేస్టేషన్‌ను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ సోయం బాపురావు అన్నారు. ఆదివారం అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని 508 రైల్వేస్టేషన్ల అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌లో శంకుస్థాపనలో భాగంగా ఆదిలాబాద్ స్టేషన్‌లోనూ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైల్వేస్టేషన్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 21 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ.17.80కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. ఆధునిక వసతులతో పాటు ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా సుందరీకరిస్తామని తెలిపారు. రైల్వే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు, పార్కింగ్ ఇతర సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు త్వరలోనే ఒక శుభవార్త వింటారని ఎంపీ పేర్కొన్నారు. 8 రోజుల్లోనే ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వేలైన్ పనుల ప్రారంభానికి సంబంధించిన శుభవార్త వింటారన్నారు. దీంతో జిల్లా వాసుల కల నెరవేరుతుందని తెలిపారు. రైల్వేస్టేషన్‌లో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. నూతన రైళ్లు వస్తాయని తెలిపారు. ఆదిలాబాద్ నుండి నిర్మల్, ఆర్మూర్ మీదుగా హైదరాబాద్‌కు రైల్వే లైన్ నిర్మాణం కోసం కేంద్రం ఏంఓయూ కోసం రాష్ట్రప్రభుత్వాన్ని పిలిచింది కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు జీవీ రమణ, నాందేడ్ డివిజనల్ ఇంజనీర్ రితేష్ కుమార్, రైల్వే అధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్, సుహాసినిరెడ్డి పాల్గొన్నారు.



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వారోత్సవాలు జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ నెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం అన్ని గ్రామాల్లో ఆదివాసులు ఘనంగా జరపాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసుల హక్కుల దినోత్సవాన్ని వారి సమస్యల పరిష్కార వేదికగా జరపబడుతున్న సందర్భంగా అన్ని గ్రామాల్లో ఈ నెల 1 నుండి 15 వరకు వారోత్సవాలు జరపాలని, 9న ప్రతి గ్రామంలో ఆదివాసీ జెండా ఎగరాలని పేర్కొన్నారు. ఈ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలపై పోరాటాలకు ఆదివాసులు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన అటవీ, పర్యావరణ చట్టం ఆదివాసుల జీవితాలకు గొడ్డలి పెట్టులా, పీసా, 1/70 షెడ్యూల్ చట్టలకు భిన్నంగా ఉన్నాయని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలోని ఆదివాసుల రక్షణకు కేంద్రం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఉయిక విష్ణు, ఉపాధ్యక్షులు మడావి నాగోరావ్, సహాయ కార్యదర్శులు ఆడ అర్జున్, జిల్లా కమిటీ సభ్యులు మేస్రం మహేష్ పాల్గొన్నారు.

వరద బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ సాయం



నవతెలంగాణ-బేల

మండలంలోని కొలాం వరుర్ గ్రామంలో ఆదివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి దీనావస్థలో ఉన్న పేద కుటుంబాలకు టార్పాలిన్ కవర్లు, వంట సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎస్.గంగేశ్వర్, మండల రెడ్‌క్రాస్ సొసైటీ కోర్డినేటర్ సామ రూపేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో భారీ వర్షాలకు ఇండ్లు కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న గిరిజన ఆదివాసీ గ్రామాలలో జిల్లా రెడ్‌డ్రెస్ సొసైటీ తరపున టార్పాలిన్ కవర్లు, వంట సామాగ్రి పంపిణీ చేశామన్నారు. అత్యవసర సమయంలో రెడ్‌క్రాస్ సొసైటీ తరపున రక్తదాన శిబిరాలు, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ ఎంసీ మెంబర్ విజయ్ బాబు, ఉప్పాల కిషన్, బత్తుల నరేష్, నేరడిగొండ కోర్డినేటర్ కుంట కిరణ్ కుమార్, ప్రవీణ్, మాజీ సర్పంచ్ అయ్యూ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మడావి చంద్రకాంత్ పాల్గొన్నారు.

గౌడ సంఘం భవనాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అన్ని సంఘాలకు, కులాలకు సమాన ప్రాతినిధ్యం వహిస్తూ కులవృత్తులతో పాటు చేతివృత్తులను కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలను కొనసాగిస్తుందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ద్వారకానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గౌడ సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని గౌడ సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. గౌడ సంఘం సభ్యులు డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు సర్దార్ పాపన్నగౌడ్ చిత్రపటాలకు పూజ చేసి గౌడ సంఘం లేబుల్ స్టిక్కర్‌ను ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జోగు రామన్న కృషితో గౌడ సంఘానికి అన్ని విధాల సహకారాన్ని అందించి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. రెడ్డి సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేయడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధితో పాటు ప్రధాన జంక్షన్‌లను పూర్తి చేసుకుని అలాగే శివాజీచౌక్, గాంధీచౌక్, నెహ్రూచౌలను త్వరలో సుందరీకరణ పనులు చేపడతామని పేర్కొన్నారు. కులవృత్తులను కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంఘాలకు అన్ని మతాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, భరత్, సాజిదొద్దీన్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అని, ఆశయ సాధనకు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదివారం జయశంకర్ జయంతిని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్ర పటం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణతల్లి చౌక్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ తొలిదశ మలిదశలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరపురానివని, ఆయన స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పట్టణ అధ్యక్షులు అజయ్, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, అశోక్ స్వామి, కౌన్సిలర్ భరత్, సాజిదొద్దీన్ పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో..

తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సదా స్మరణీయులని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జయశంకర్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్స్, కార్యాలయాలలో జయశంకర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా పోలీసు ముఖ్య కార్యాలయంలో డిసిఆర్బి డిఎస్పి పోతారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌పి సిసి దుర్గం శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎస్సైలు అన్వర్ ఉల్ హక్, సాయన్న, హీరాలాల్, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, ఏఎస్‌ఐలు పండరి, గంగా సింగ్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల జయశంకర్ జయంతి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటికీ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు మాత్రం ఇప్పటివరకు నెరవేరకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్



ఉట్నూర్

కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, జీవి రమణ, విజయ్ గన్నోజి, రాజు యాదవ్, సాయితేజ రాము, కాంత, ముఖీమ్, శివకిరణ్, రోహిదాస్ ఉన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జయశంకర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి డీఎంహెచ్ఓ డా.నరేందర్ రాథోడ్, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు.

ఉట్నూర్ : తెలంగాణ ఉద్యమకారుడు జయశంకర్ జయంతిని ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయంలో ఉద్యోగులు, జయశంకర్ చౌక్‌లో నేతకాని సంఘ నాయకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిబ్బంది జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఐటీడీఏ ఏపీఓ జనరల్ భీంరావ్, ఈఈ భీంరావ్, ఏవో రాంబాబు, ఉద్యోగులు, కుల సంఘాల నాయకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది ఉన్నారు.

సిరికొండ : మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన రాష్ట్ర సాధన కోసం చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోకల చిన్నరాజన్న, మాజీ సర్పంచ్ పెంటన్న, లక్ష్మణ్, రాజు, మసూద్, అజ్గర్, డాక్టర్ లక్కం సాయిచరణ్ పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండల పరిసత్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్ : మండల కేంద్రంతో పాటు సొనాలలో జయశంకర్ జయంతి నిర్వహించారు. గురుకుల పాఠశాలలో నిర్వహించిన జయంతి వేడుకల్లో వైస్ ప్రిన్సిపాల్ రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉద్యమ నాయకుడిగా ఎదిగిన మహనీయుడని, తెలంగాణ కోసం నిరంతరం కృషి చేసిన వారిలో మొదటి వ్యక్తి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధ, ఇందూజా, కిరణ్, సంతోష్, సర్పంచ్ సురేందర్ యాదవ్, నాయకులు తహెర్, నారాయణరెడ్డి, ఎలక రాజు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తాంసి : జయశంకర్ జయంతిని తాంసి, భీంపూర్ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పింరాఉ. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ రవీందర్, సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్. ఎస్ఐ లాలొసింగ్ నాయక్, శివరాం, సదానంద్, వెంకన్న పాల్గొన్నారు.

తలమడుగు : ఎంపీడీఓ కార్యాలయంలో జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రమాకాంత్ మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మొదటి వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి, ఎంపీఓ దిలీప్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ నగేష్, సిబ్బంది నర్సింగ్, ఊశన్న, గ్రామస్తులు నవీన్‌రెడ్డి, పురుషోత్తం పాల్గొన్నారు.



సిరికొండ



బోథ్



తలమడుగు

కేజీవీల్స్ ట్రాక్టర్స్ రోడ్లపై నడిపితే చర్యలు

నవతెలంగాణ-బెజ్జూర్



కేజీవీల్స్ ట్రాక్టర్లు ప్రధాన రహదారులపై తిరగడం వల్ల రోడ్లు చెడిపోయే ప్రమాదం ఉందని, కేజీవీల్స్ ట్రాక్టర్లు ప్రధాన రహదారులపై నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ యజమానులకు ఎస్సై విక్రమ్ ఆదివారం హెచ్చరికలు జారీ చేశారు. కేజీవీల్స్ ట్రాక్టర్లు రోడ్లపై కనబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజా ఉద్యమకారుడు గద్దర్‌కు జోహార్లు

నవతెలంగాణ-కాసిపేట

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎనలేని కృషి చేసి, తన ఆట పాటలతో ఉర్రూతలూగించిన ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ అకస్మాత్తుగా చని పోవడం తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంఛార్జి కొయ్యల ఏమాజి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన ఆట పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేశారని అన్నారు. తెలంగాణ సాధనలో ఆయన పాత్ర మరువ లేనిదని అన్నారు. కార్మిక, కర్షక, పేద ప్రజల కోసం తన ప్రాణాన్ని ఫణంగా పెట్టారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ముంబైలో కవ్వాల్ వాసి మృతి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన సంకే అనంతి(58) అనే వ్యక్తి ముంబైలో రోడ్డు దాటుకుతుండగా ప్రమాదానికి గురై మృతి చెందినట్టు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. బతుకుదెరువు కోసం ముంబై వెళ్ళిన అనంతి ఆదివారం రోడ్డు ప్రమాదానికి గురికావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

నూతన జీఎం రవిప్రసాద్‌కు సన్మానం

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాకు బదిలీపై నూతనంగా వచ్చిన జనరల్ మేనేజర్ రవిప్రసాద్‌ను టీబీజీకేయస్ వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు నాయకత్వంలో టీబీజీకేయస్ నాయకుల తరపున పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్రాజ్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియాలో కార్మికుల సంక్షేమం గురించిప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. గోలేటిలోని మెగా ఓసీ, ఎంవీకె ఓసీని త్వరగా ప్రారంభించి ఉత్పత్తి ప్రారంభించే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ రవిప్రసాద్ మాట్లాడుతూ ఏరియా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ఉత్పత్తి, సంక్షేమం సమానంగా ఉండే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. రక్షణతో కూడిన ఉత్పత్తి తీయడం కోసం గుర్తింపు సంఘం సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రకాష్‌రావు, లెవన్‌మెన్ కమిటీ మెంబర్ మంగీలాల్, టీబీజీకేఎస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ నల్లగొండ సదాశివ్, సెంట్రల్ కమిటీ నాయకులు రాయలింగు, జీఎం కమిటీ నాయకులు చంద్రశేఖర్ సమ్మయ్య, మారిన వెంకటేశ్, ఫిట్ కార్యదర్శులు కార్నాదం వెంకన్న పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) ఐక్య సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ప్రక్కన గల కమిటీ హాల్ ఆవరణలో ఆచార్య జయశంకర్ సార్ 89వ జయంతి వేడుకలను సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం నాయకులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ దిశ నిర్దేశకుడు తెలంగాణ ఉద్యమ నేత జయశంకర్ సార్ సేవలు మరవలేనివని, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని, తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి శ్రీరామోజు భాస్కరాచారి, బట్టుపల్లి అశోక్ చారి, గౌరవ అధ్యక్షుడు సురేష్ చారి, రాష్ట్ర నాయకులు శ్రీమంతుల వేణుగోపాల్ చారి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామోజు వెంకటయ్య చారి, కస్తూరి రమేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

9, 10న మహాధర్నాను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్



నవతెలంగాణ-రెబ్బెన

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9, 10వ తేదీల్లో కలెక్టరేట్ ఎదుట నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను మండలకేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మికులు అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చుతూ పార్లమెంటులో చట్టం చేసిందని, కార్మిక వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐదు కనీస జీవోలను అమలుచేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె నేటికి 32వ రోజు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుధాకర్, రమేష్, వెంకటి, శంకర్, బాబాజీ, ప్రకాష్, గోపాల్, లక్ష్మి, శోభ పాల్గొన్నారు.

కార్మికదీక్షను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు పేపర్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎనిమిదో తేదీ చేపట్టనున్న కార్మిక దీక్షను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఒక ప్రకటనలో కోరారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్థానిక ఎస్పీఎం స్టాఫ్ గేట్ ముందు దీక్ష చేపట్టనున్నట్టు తెలిపారు.

8న అతిథి అధ్యాపకులకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల ఎనిమిదో తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ డి.లక్ష్మినరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు కళాశాలలో నిర్వహించే ఈ ఇంటర్వ్యూలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని ఆయన సూచించారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

- జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని జడ్పీ చైర్పర్సన్ కోవలక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్లో ఏర్పాటుచేసిన పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగేలా నాగేశ్వరరావు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులుగా ఇరుకుల ఆంజనేయులు, కడదాసు మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మారని వెంకటేశ్వర్లు, కోశాధికారి వనమాల మురళి కృష్ణ, గౌరవ అధ్యక్షుడు సామల రాజయ్యలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కోవ లక్ష్మీ మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని అందుకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆసిఫాబాద్‌లో నిర్మిస్తున్న పద్మశాలి సంఘం భవనానికి రూ.50 లక్షలతో పాటు స్థలం కోసం స్వయంగా రూ.5 లక్షల ఇచ్చినట్లు గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో మహానీయుడైన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వాంకిడి మండల కేంద్రంలోనూ కొండా లక్ష్మణ్ బాపూజీ, మాజీ మంత్రి కోట్నాక భీమ్రావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్థలం కేటాయించినట్లు తెలిపారు. ముందుగా మార్కండేయ ఆలయం నుండి పట్టణంలోని పొట్టి శ్రీరాములు, గాంధీ చౌక్ వివేకానంద చౌక్, కొమరం భీమ్ చౌక్, మీదుగా సభ వరకు పద్మశాలీలు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టీజీఓ సంఘం అధ్యక్షుడు శ్యామ్ నాయక్, ఎంపీపీ మల్లికార్జున యాదవ్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, మార్కెట్ కమిటీ చైర్మన్ గాధవేని మల్లేష్, మాజీ చైర్మన్ చిలువేరు వెంకటేశ్వర్లు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూపున రమేష్, యువకులు, మేధావులు పాల్గొన్నారు.



రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు ఘన నివాళి



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

నజ్రూల్‌నగర్ విలేజ్ నెంబర్ 12కు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ సురేష్ మండల్(39) ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆదివారం మృతదేహానికి పలువురు రాజకీయ నాయకులు, రిటైర్డ్ ఆర్మీ జవాన్లు ఘన నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. నజ్రూల్‌నగర్ విలేజి నెంబర్-12కు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ గత నెల 31న రాత్రి సమయంలో తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పశువును ఢీకొట్టి అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. 2002లో ఆర్మీలో చేరిన సురేష్ మండల్ వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించి 2018లో ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం స్వగ్రా మమైన విలేజి నెంబర్ 12లో కుటుంబ సభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. హైదరాబాదు నుంచి మృతదేహం ఆదివారం సాయంత్రం స్వగ్రామానికి చేరడంతో జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో పాటు పలువురు రాజకీయ, ఆర్మీ రిటైర్డ్ జవాన్లు ఘన నివాళ్లర్పించారు. సురేష్ మండల్ తన అవయవ దానానికి అంగీకరించడంతో బతికున్నప్పుడు దేశ సేవ చేయగా మరణించి మరొకరికి అవయవ దానం చేసి చిరకాలం జీవించాడని పలువురు కొనియాడారు. మృతుకి భార్య తపాసీమండల్, కూతురు అనిస్క(12) ఉన్నారు.

క్యాంటీన్‌లో భోజన సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి కెకె ఓసీపీ క్యాంటీన్‌లో సింగరేణి యాజమాన్యం భోజన సౌకర్యాన్ని కొనసాగించాలని సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం కేకేఓసీపీని ఆయన సందర్శించి కార్మికులకు అందుతున్న సౌకర్యాలపై ఆరాతీశారు. నిత్యవసర వస్తువులు కూరగాయల ధరలు పెరుగుదల పేరుతో కార్మికులకి భోజన సౌకర్యాన్ని నిలిపివేస్తున్నామని, సంస్థ ప్రకటించడం సరికాదని అన్నారు. రూ.కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీలో కార్మిక సంక్షేమానికి కోతలు విధించకుండా బడ్జెట్‌ను ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంచి క్యాంటీన్‌లో యధావిధిగా భోజన సౌకర్యం కొనసాగించాలని అవసరమైతే సబ్సిడీపైన భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు. యూనియన్లకు మైన్స్ సేఫ్టీ కమిటీలలో ప్రాతినిధ్యం ఇవ్వకుండా కాలపరిమితి ముగిసినా ఇంకా కొనసాగుతున్న గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల అసమర్థత వలన యాజమాన్యం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వి.ఐలయ్య, కార్యదర్శి అల్లి రాజేందర్, ఆర్గనైజర్ భరత్ పాల్గొన్నారు.

కుమురం భీం జిల్లాతో గద్దర్‌కు అనుబంధం



కాగజ్‌నగర్‌లో గత ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతున్న గద్దర్ (ఫైల్)

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రజాగాయకుడు గద్దర్ అనారోగ్యంతో మృతి చెందడం కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆయన అభిమానులను ఆవేదనకు గురి చేసింది. జిల్లాలోని పలు ప్రాంతాలలో గతంలో గద్దర్ పర్యటించి వెళ్లారు. ఆరేళ్ల క్రితం ఆసిఫాబాద్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్‌లోని లుంబినీ దీక్ష భూమిలో నిర్వహించిన టీ మాస్ కార్యక్రమంలో గద్దర్ పాల్గొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 2018, డిసెంబర్ నాలుగో తేదీన కాగజ్‌నగర్‌లోని ఎస్పీఎం క్రీడా మైదానంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తరపున పాల్గొని ప్రసంగించారు. ఐదేళ్ల క్రితం సిర్పూరు(టి) మండలకేంద్రంలో ఓయు విద్యార్థి నేత దుర్గం భాస్కర్ వివాహానికి కూడా గద్దర్ హాజరయ్యారు. ప్రాణహిత ప్రాజెక్టు సాధన కోసం జరిగిన పాదయాత్రలో గద్దర్ పాల్గొని కౌటాల మండలం తుమ్మిడిహేటి వద్ద ప్రాణహిత నదికి పూజలు నిర్వహించారు.

గద్దర్ మృతికి సంతాపం

ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సీపీఐ(ఎం) కాగజ్‌నగర్ డివిజన్ కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. గద్దర్ పాటలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని, ఎన్నో ఉద్యమాలకు ఊపు తెచ్చిన గద్దర్ కన్ను మూయడం బాధాకరమని డివిజన్ కమిటీ నాయకులు ముంజం ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం కూడా గద్దర్ మృతికి సంతాపం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబసభ్యులకు సంఘం నాయకులు మార్త సత్యనారాయణ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-ఆసిఫాబాద్

న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 32వ రోజు కలెక్టరేట్ ఎదుట కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం గత నెల రోజులుగా సమ్మె చేస్తున్న తమను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు సభదృష్టికి తమ సమస్య తీసుకువెళ్లడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చొరవ తీసుకుని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చునార్కర్ శంకర్, మాట్ల రాజు, సెండే నవీన్, చిట్యాల సునీల్, దుర్గ, మహేశ్వర్, నాగేశ్వర్, యమున, తాహెర్, ఇగిరపు సాగర్, సాబీర్, ఇస్తారి, శంకర్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫ్యామిలీ కౌన్సిలర్, ఆర్బిట్రేటర్ ఎంపిక



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణానికి చెందిన న్యాయవాది రాజలింగు మోతే ఇంటర్ నేషనల్ ఐకానిక్ అవార్డు, ఉత్తమ ఫ్యామిలీ కౌన్సిలర్, ఆర్బిట్రేటర్ అవార్డుకు ఆదివారం ఎంపికయ్యారు. పట్టణంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్, ఆర్బిట్రేషన్ సెంటర్‌ను నడిపిస్తూ, కుటుంబ కలహాలను, పౌర వివాదాలను పరిష్కరిస్తున్నందుకు గాను ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డును స్థానిక ఎస్సై బి.అశోక్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజలింగు మోతేను అభినందించారు. అనంతరం రాజలింగు మోతే మాట్లాడుతూ కుటుంబ కలహాల పరిష్కారానికి ప్రతి శని,ఆదివారాలలో తమ కేంద్రంలో సంప్రదిస్తే, పరిష్కార మార్గాలు చూపెడదామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పట్టణంలో గడపగడపకు బీజేపీ ప్రచారం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలో ఐదవ వార్డ్ అమరవాదిలో బీజేపీ ప్రగతి పత్రం కార్యక్రమమంలో భాగంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పత్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం గడపగడపకు ప్రచారం చేపట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పరిపాలనలో సాధించిన ప్రగతి పత్రాలను ప్రతి గడపకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పత్తి శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా గుర్తిస్తే తప్పకుండా చెన్నూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తానని అన్నారు. స్థానిక సమస్యలు ఏవైతే ఉన్నాయో సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని డబల్ ఇంజన్ సర్కార్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే గొప్పగా తీర్చిదిత్తామని, బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడిన తక్షణమే ప్రతి కుటుంబంలో అర్హులైన అందరికీ డబల్ పెన్షన్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువత అందరికి ఉద్యోగ ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు జంగపల్లి మల్లయ్య, సీనియర్ నాయకులు గజ్జల వెంకన్న, క్రాంతి కుమార్, ప్రశాంత్, పోశం పాల్గొన్నారు.

ఘనంగా జాగృతి ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

భారత జాగృతి 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కాగజ్‌నగర్‌లో జాగృతి జెండాను జిల్లా అధ్యక్షులు పర్శ చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ముందుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో భారత జాగృతి ముందంజలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూరు తాలూకా అధ్యక్షులు డోకె దామోదర్, జిల్లా మహిళా కన్వీనర్ మాచర్ల వినోద, తాలూకా కన్వీనర్ మల్లీశ్వరి, మండల కన్వీనర్ శ్రీనివాస్, విద్యార్థి విభాగం కన్వీనర్ వెంకటేష్ పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
సోమవారం 07 ఆగస్టు 2023



బైంసాలో ఒకరిపై దాడి

నవతెలంగాణ-భైంసా

పట్టణంలోని ఆంధ్రబ్యాంకు సమీపంలో ఎస్ఎస్‌సి కేబుల్ నెట్ వర్క్ మేనేజర్ రాజారామ్‌పై పలువురు దాడికి పాల్పడ్డారు. కేబుల్ వైఆర్‌కి సంబంధించిన గొడవలో సిటీ ఛానెల్‌కు చెందిన, సోహెబ్ పంచ్‌తో దాడికి పాల్పడ్డాడు. దీంతో రాజారాం కంటికి తీవ్ర గాయాలు కావడంతో బాధితున్ని చికిత్స నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. సోయబ్‌తో పాటు పది మంది తనపై దాడికి వచ్చారని బాధితుడు రాజారాం తెలిపాడు. ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కుభీర్

మండల కేంద్ర గ్రామ పంచాయతీలో ఆదివారం ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి 69వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్, ఉపాధ్యక్షుడు మోహినుద్దీన్‌తో పాటు సర్పంచులు, కార్యకర్తలు కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఒక్కరిని కలుపుకొని ఎల్లవేళలు ఇలానే ఉండాలని, రానున్న రోజులలో మరిన్ని పదవులు చేపట్టాలని ఆక్షాంక్షించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీరా విజయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కందుర్ సంతోష్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల పీరాజి, సూది రాజన్న, నగలింగం బాబు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో నాయకులు నివాళ్ళ అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్త అశోక్‌కుమార్, దోని శ్రీశైలం, గోలెం వెంకటేష్, ఆర్ నరసింహారెడ్డి, మాచర్ల శ్రీనివాస్, మందాడె సుధాకర్, లెండుగురె శ్యాంరావు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. కార్యక్రమంలో జాగృతి మండల కన్వీనర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి, సురేష్‌చారి, నరసింహాచారి, రాకేష్, శ్రీనివాస్, సదాశివ్, చిరంజీవి పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లో విశ్రాంత ఉద్యోగులు


జన్నారంలో..

జన్నారం : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దామని, ఎంపీపీ మాదాడి సరోజన జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ఎస్సై పి.సతీష్, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడార్ల నర్సయ్య అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మండలంలో వేరువేరు ప్రదేశాల్లో వారి కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ల అర్పించారు. మండల కేంద్రంలో ఎంపీపీ మాదాడి సరోజన ప్రొఫెసర్ జయశంకర్, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శీలం రమేష్, నాసాని రాజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి పద్మ బుచ్చన్న, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, స్థానిక సర్పంచి జక్కు భూమేష్ పాల్గొన్నారు.


రెబ్బెన ఎంపీడీఓ కార్యాలయంలో

రామకృష్ణాపూర్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం క్యాథనపల్లి మున్సిపల్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ల అర్పించారు. ఆమె మాట్లాడుతూ వారి ఆశయ సాధకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ జి.వెంకట నారాయణ, వైస్ చైర్మన్ విద్యా సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాండూర్ : తెలంగాణ ఉద్యమ ఊపిరి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ త్యాగమయ జీవితం, సాదాసీదా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సీఓఈ ప్రిన్సిపల్ ఐనాల సైదులు అన్నారు. ఆదివారం జయశంకర్ సారు 89వ జయంతిను పురస్కరించుకొని కళాశాల ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఉపాధ్యాయులతోకలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎండి కౌసర్, అధ్యాపకులు తాటిపాముల నరేష్, ఎండీ రఫి, దుర్గం రమాదేవి, తిరుపతి, పల్లికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ప్రణయ్ కుమార్ జయంతి సందర్భంగా సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సిరంగి శంకర్, సీనియర్ అసిస్టెంట్ గిరిధర్ పాల్గొన్నారు.

మందమర్రి : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మునిగంటి కృష్ణయ్య ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు.

నస్పూర్ : టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సంఘభవనంలో నాయకులు ఘననివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా వైస్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం చర్చల ప్రతినిధి వెంగల కుమారస్వామి, బ్రాంచ్ సెక్రటరీ పానుగంటి సత్తయ్య, ఏరియా నాయకులు తోంగల రమేష్, రౌతు సత్యనారాయణ, నీలం సదయ్య, అన్వేష్‌రెడ్డి పిట్ సెక్రటరీలు గోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎంబడి తిరుపతి పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం చేసిన సేవలు మరువలేనివని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు రామస్వామి అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందంతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రాల వేంకటేశ్వర్లు, యూనిట్ అధ్యక్షుడు కె.రమేశ్, ఉపాధ్యక్షులు షిరాజ్ ఉల్ హక్, అసోసియేట్ అధ్యక్షురాలు అమలమేరి, సభ్యులు భీంరావు, సుభాష్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.


రామకృష్ణాపూర్‌లో..

రెబ్బెన : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ అమ్జత్‌పాషా, కోఆప్షన్ సభ్యుడు జహీరొద్దీన్, ఏపీఎం బుచ్చన్న పాల్గొన్నారు. అదేవిదంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అహల్యాదేవి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు.


తాండూర్‌లో..


నస్పూర్‌లో..


కాగజ్‌నగర్‌లో..

మాదిగల మహాసభ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప సభ విజయవంతం చేయాలని ఎంఎస్పి మండల ఇన్‌చార్జ్ రేగుంట సాగర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ రేగుంట మహేష్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవం నిలబెట్టుకునే దిశగా నిర్వహించే విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలన్నారు. ఐక్యంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. ఆగస్టు 8వ తేదీన కాగజ్‌నగర్ కేంద్రంలో సన్నాహక సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సభకు కూడా మాదిగలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇగురపు లక్ష్మణ్, ప్రభాకర్, ఉప్పరి కుమార్, ఇగురాపు నరేష్, జవిద్, పరిబ్, రేగుంట రాజు, మోతే తిరుపతి, శేకర్, మురళి, సంబయ్య పాల్గొన్నారు.

గద్దర్ మృతి తీరని లోటు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

గద్దర్ మృతి తీరని లోటని ప్రజాపంథా జిల్లా నాయకులు ఎస్.గంగన్న అన్నారు. పేద ప్రజల హక్కుల కోసం పోరాడి ఎర్ర జెండాకే వన్నె తెచ్చిన ఘనత గద్దర్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. ఆయనతో ఉన్న పరిచయం, అనుభవాలను గుర్తు చేసుకుంటూ చింతల్‌చాంద గ్రామంలో ఆదివారం సాయంత్రం నివాళులు అర్పించారు.

అడెల్లి పోచమ్మను దర్శించుకున్న రామారావు పటేల్

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని సుప్రసిద్ధ అడెల్లి శ్రీ మహా పోచమ్మను ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామారావు పటేల్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.



ఆదివాసుల్లో రాజకీయ చైతన్యం రావాలి

- ఐటీడీఏ డైరెక్టర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య

నవతెలంగాణ-కౌటాల



ఆదివాసులో రాజకీయ చైతన్యం రావాలని వారి ఐక్యత వర్ధిల్లాలని ఐటీడీఏ డైరెక్టర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని జగదాంబ ఫంక్షన్‌హాలులో ఏర్పాటుచేసిన ఆదివాసుల రాజకీయ చైతన్య సభలో ఆయన మాట్లాడారు. సిర్పూర్ నియోజకవర్గంలోని గిరిజన ఆదివాసులను రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బెదిరింపులకు గురిచేస్తే ఊరుకోమని అన్నారు. ఐటీడీఏ డైరెక్టర్ కుమ్రం మాంతయ్య కొలావార్, మన్నెవార్ సంఘం జిల్లా అధ్యక్షుడు మెర్పెల్లి బ్రహ్మయ్య అన్నారు. బీఎస్పీ నాయకుడు బెదిరింపులకు గురిచేయడం సరికాదని, అమాయక గిరిజనులను లొంగదీసుకోవాలని కుట్రపూరిత బెదిరింపులకు పాల్పడితే గిరిజనుల బలమేమిటో చూపిస్తామన్నారు. ఆదివాసులంతా కూడా బహుజనులేనన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజల అవసరాలను తెలుసుకొని మీకు చేతనైతే సేవ చేయాలన్నారు. ఆదివాసులపై ఇలాంటి దాడులు, బెదిరింపులు పునరావృతమైతే తర్వాత జరిగే పరినామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆదివాసీ రాజకీయ చైతన్య కార్యక్రమంలో కొలావార్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పారుపెల్లి పోచం, జిల్లా అధికార ప్రతినిధి మెర్పెల్లి సదాశివ్, బెజ్జూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సకారాం, వైస్ ఎంపీపీ పురుషోత్తంతో పాటు కౌటాల, చింతలమానెపెల్లి పాల్గొన్నారు.



పద్మశాలీల్లో రాజకీయ చైతన్యం రావాలి



నవతెలంగాణ-మందమర్రి

తెలంగాణ రాష్ట్రంలో గల 33 జిల్లాల్లో విస్తరించి ఉన్న పద్మశాలీల్లో రాజకీయంగా చైతన్యం రావాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిలగాని సుదర్శన్, ఆవిడపు వెంకటేశం పిలుపునిచ్చారు. ఈ నెల 13న కోరుట్లలో నిర్వహించ తలపెట్టిన పద్మశాలి రాజకీయ యుద్ధభేరి పోస్టర్లను ఆదివారం మందమర్రి పద్మశాలి సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష మందికి తక్కువ కాకుండా కోరుట్లలో నిర్వహించనున్న సభకు మంచిర్యాల జిల్లా పరిదిలోని 18 మండలాలకు చెందిన పద్మశాలి కుల బాంధవులు జాతరగా తరలిరావాలని కోరారు. చట్టసభల్లో పద్మశాలీలు ప్రాతినిధ్యం వహించాలంటే పద్మశాలి కుల బాంధవులు రాజకీయంగా చైతన్య వంతంగా ఎదగాలని అభిప్రాయపడ్డారు. హలో పద్మశాలి-చలో కోరుట్ల అనే నినాదంతో చైతన్యవంతులై ఎవరికివారుగా కోరుట్ల సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు చెలిమెల అంజయ్య, కోశాధికారి లక్ష్మీనారాయణ, మందమర్రి పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు కొంపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి సామల సత్యనారాయణ, కోశాధికారి గాదాసు శంకరయ్య, ఉడత మొగిలి పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఏదీ..?

- కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు రాజారమేష్

నవతెలంగాణ-చెన్నూర్

2018 ఎన్నికల్లో నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తానని ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇచ్చిన మాట్ల ఏమైందని కాంగ్రెస్ నియోజవకర్గ నాయకుడు రాజా రమేష్ ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలో పార్టీ కార్యలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటమి భయం పట్టుకున్న సుమన్ అనుచరులతో కాంగ్రెస్ ఫ్లెక్సీలు చించడం, పార్టీ కార్యాలయాల ముందు దారులు మూసేయడం లాంటి వికృత చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇంటికోక ఉద్యోగం అన్న కేసీఆర్ రెండు ఉద్యోగాలు ఇచ్చాడని, అది కూడా ప్రభుత్వానికి తిరిగి రెవెన్యూ వచ్చేవే అని, ఒక ఇంట్లో తండ్రికి, అటూ కొడుకుకి మందు అలవాటు చేసి, తాగుడును ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుతున్నాడని విమర్శించారు. సుమన్ నిజంగా నియోజకవర్గంలో అభివృద్ధి చేసి వుంటే, గెలుపుపై ధీమా వుండేదని, ప్రజల్లో ఆదరణ వుండేదని తెలిపారు. ఓటమిని ముందే పసిగట్టిన సుమన్ దాని నుండి బయటకు రాలేక నాపై బురద చల్లి, పైశాచిక ఆనందాన్ని పొందడానికి చూస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గజ్జల అంకయ్య గౌడ్, తగరం వెంకటి, రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మంతేన లక్ష్మయ్య, మంతేన సమ్మయ్య, చెన్నూరి శ్రీధర్, నాగరాజు, శేఖర్‌రెడ్డి, బొందయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

నేటి నుండి గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-నస్పూర్

నేటి నుండి ఈ నెల 10వ తేదీ వరకు గృహలక్ష్మి పథకం దరఖాస్తులు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సొంత ఇంటి స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని వారికి ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, పథకం అమలుకు మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపారు. జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాలకు 9వేల400 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, గృహలక్ష్మి పథకం లబ్ది కోసం అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక గృహలక్ష్మి కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హత గల అభ్యర్థులు సకాలంలో దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నీటిలో రిమ్స్ పీజీ స్టూడెంట్ గల్లంతు


రిమ్స్‌లో చికిత్స పొందతున్న కార్తీక్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని శివగాట్ గ్రామ సమీపంలో గల కోటిలింగాలను దర్శించుకునేందుకు వెళ్లి రిమ్స్ ఫస్ట్ ఇయర్ పిజి స్టూడెంట్ గల్లంతయ్యాడు. ఆర్థో ఫస్ట్ ఇయర్ పిజి విద్యార్థి, మరో కొంతమంది ఫస్ట్ ఇయర్ పీజీ విద్యార్థులతో కలిసి ఆదివారం శివాఘాట్ ప్రాంతంలో కోటిలింగాలను దర్శించుకునేందుకు వెళ్లినట్లు రిమ్స్ వర్గాలు తెలిపాయి. తెలిసిన వివరాల ప్రకారం.. రాథోడ్ ప్రవీణ్ అనే ఆర్థో ఫస్ట్ ఇయర్ పిజి స్టూడెంట్ కోటిలింగాలను దర్శించుకునే క్రమంలో స్నానానికి వెళ్లగా అదుపుతప్పి నీళ్లలో పడిపోయాడు. కాపాడేందుకు ప్రయత్నించిన మరో ఫస్ట్ ఇయర్ పిజి స్టూడెంట్ ఇఎన్‌టి కార్తీక్ నీళ్లలో పడిపోయాడు. కానీ స్వల్పగాయాలతో బయటపడి ప్రస్తుతం రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. మరో పీజీ స్టూడెంట్ రవళితో పాటు మరి కొంత మంది వీకెండ్ కోసం వెళ్లిన క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయంపై రిమ్స్ డైరెక్టర్, పలువురు వైద్యులు ఆరా తీస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మంథని

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో ఆదివారం ఉదయం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. మంథని మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామానికి చెందిన మల్ల సంపత్‌రెడ్డి మంథనిలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజువారికి గాడుదుల గండి వైపు గ్రామస్తులతో కలిసి మార్నింగ్ వాకింగ్‌కు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చి కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో సంపత్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

బిజెపి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా పోతరవేని క్రాంతి కుమార్

నవతెలంగాణ-మంథని

మంథని పట్టణాకి చెందిన పోతరవేని క్రాంతికుమార్ బీజేపీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ క్రాంతి కుమార్‌కు నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. తన నియామకానికి సహకరిం చిన రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేంద, జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ రావుల రామ్ నాథ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.